(v) ఒక దానిని నిగమ నికాయము సొంతముగా మరొక దానిని, నిగమ నికాయములు, భాగస్వాములుగా ఉన్న ఫర్మ్ సొంతముగా కలిగి యున్నయెడల, అధిక సంఖ్యలో అట్టి నిగమ నికాయముల ఈక్విటీ వాటాలను నేరుగాగాని, పరోక్షముగా గాని ఒకే వ్యక్తి లేదా వ్యక్తుల సముదాయము నిగమిత మొనర్చబడినదైనను కాకున్ననూ, సొంతముగా కలిగియున్నచో;

(బి) సంబంధిత వార్తాపత్రిక స్థాపనల మధ్య కార్యనిర్వహణ పరమైన సమగ్రత ఉన్నయెడల

ఉమ్మడి నియంత్రణలో ఉన్నట్లుగా భావించవలెను."

# వర్కింగు జర్నలిస్టుల మరియు ఇతర వార్తాపత్రిక ఉద్యోగుల (సేవా షరతులు) మరియు వివిధ నిబంధనల చట్టము, 1955

(1955 లోని 45వ చట్టము)

(20 డిసెంబరు, 1955)

వార్తాపత్రిక స్థాపనలలో పెట్టుకొనబడిన వర్కింగు జర్నలిస్టుల మరియు ఇతర వ్యక్తుల సేవాషరతులను కొన్నింటిని క్రమబద్ధము చేయుటకైన చట్టము.

భారత గణరాజ్యము యొక్క ఆరవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయడమైనది.

## అధ్యాయము - I

## ప్రారంభిక

సంగ్రహనామము, విస్తరణ.

1. (1) ఈ చట్టమును, *వర్కింగు జర్నలిస్టుల మరియు ఇతర వార్తాపత్రిక ఉద్యోగుల (సేవాషరతులు) మరియు వివిధ నిబంధనల చట్టము, 1955 అని పేర్కొన వచ్చును.

(2) ఇది యావద్భారత దేశమునకు విస్తరించును.

నిర్వచనములు.

2. ఈ చట్టములో సందర్భమునుబట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప--

(ఎ) 'బోర్డు' అనగా,--

(i) *వర్కింగు జర్నలిస్టులకు సంబంధించి, 9వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన వేతనబోర్డు అనియు;

(ii) జర్నలిస్టుకాని వార్తాపత్రిక ఉద్యోగులకు సంబంధించి, 13-సి పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన వేతన బోర్డు అనియు

అర్థము;

(బి) 'వార్తాపత్రిక' అనగా సార్వజనిక వార్తలను, లేక సార్వజనిక వార్తలపై వ్యాఖ్యానములను కలిగియున్న ఏదేని నియతకాలిక ముద్రిత రచన అని అర్థము, మరియు ఈ పదపరిధియందు కేంద్ర ప్రభుత్వము ఆయా సమయము లందు రాజపత్రములో ఈ విషయమున అధిసూచించునట్టి ఇతర వర్గపు నియతకాలిక ముద్రిత రచన చేరియుండును;

(సి) 'వార్తాపత్రిక ఉద్యోగి' అనగా ఎవరేని *వర్కింగు జర్నలిస్టు అని అర్థము, మరియు ఈ పదపరిధియందు ఏదేని వార్తాపత్రిక స్థాపనలో లేదా దానికి సంబంధించి ఏ పనినైనను చేయుటకు నియమితుడైన ఎవరేని ఇతర ఉద్యోగి చేరి యుండును;

(డి) 'వార్తాపత్రిక స్థాపన' అనగా ఒకటి లేక అంతకెక్కువ వార్తాపత్రిక లను తీయుటకు లేక ప్రచురించుటకు లేక ఏదేని వార్తా ఏజెన్సీని లేక సిండికేటును నడుపుటకు ఎవరేని వ్యక్తియొక్క లేక నిగమితమైనదైనను కాకున్నను, వ్యక్తుల నికాయము యొక్క నియంత్రణ క్రిందనున్న స్థాపన అని అర్థము; మరియు

*శ్రమజీవి పాత్రికేయులు

ఈ పదపరిధియందు అనుసూచి క్రింద ఒక స్థాపనగా నిర్దిష్టపరచబడిన వార్తాపత్రిక స్థాపనలు చేరియుండును.

విశదీకరణ:- ఈ ఖండము నిమిత్తము.

(ఎ) వార్తాపత్రికల స్థాపనలలోని వివిధ శాఖలు, బ్రాంచీలు మరియు కేంద్రములు ఆ స్థాపన యొక్క భాగములుగా పరిగణించబడవలెను.

(బి) ప్రింటింగు ప్రెస్సు యొక్క ప్రధాన వ్యాపారము, వార్తాపత్రిక ముద్రణ అయినచో, అది వార్తాపత్రిక స్థాపనగా భావించబడవలెను."

(డిడి) '*జర్నలిస్టుకాని వార్తాపత్రిక ఉద్యోగి' అనగా ఏదేని వార్తాపత్రిక స్థాపనలో లేదా దానికి సంబంధించి ఏ పనిన్నైనను చేయుటకు నియమితుడైన వ్యక్తి అని అర్థము, ఈ పదపరిధియందు ఈ క్రింది వారు చేరరు--

(i) వర్కింగు జర్నలిస్టుగా పనిచేయుచున్న వ్యక్తి;

(ii) ముఖ్యముగా నిర్వహణ మరియు పరిపాలక హోదాలో నియమితుడైన వ్యక్తి; లేక

(iii) పర్యవేక్షక హోదాలో నియమితుడైయుండి, తన పదవికి సంబంధించిన విధ్యుక్త ధర్మములచేగాని, తనయందు నిహితమైన అధికారములచేగాని ముఖ్యముగా నిర్వహణ స్వభావముగల కృత్యములను నిర్వర్తించుచున్న వ్యక్తి;

(ఇ) 'విహిత' అనగా ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల ద్వారా విహితపరచబడిన అని అర్థము;

(ఇఇ) ట్రిబ్యునలు అనగా,--

(i) *వర్కింగు జర్నలిస్టులకు సంబంధించి, 13-ఎ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన ట్రిబ్యునలు; అనియు

(ii) *వర్కింగు జర్నలిస్టుకాని వార్తాపత్రిక ఉద్యోగులకు సంబంధించి 13-డిడి పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన ట్రిబ్యునలు అనియు

అర్థము.

(ఇఇఇ) "వేతనములు" అనగా, అభివ్యక్తమైనదైనను, గర్భితమైనదైనను ఉద్యోగ నిబంధనలను నెరవేర్చినచో వార్తాపత్రిక ఉద్యోగికి, అతని ఉద్యోగము విషయములో లేక అట్టి ఉద్యోగములో చేసిన పని విషయములో చెల్లించవలసినట్టి డబ్బు రూపములో తెలుపుటకు వీలున్న ప్రతిమూల్యమంతయు అని అర్థము; ఈ పదపరిధియందు-

(i) తత్సమయమున వార్తాపత్రిక ఉద్యోగి హక్కు కలిగియున్న (కరువు బత్తెముతో సహా) అట్టి బత్తెములు;

---

*పాత్రికేయుడుకాని

(ii) ఏదేని గృహవసతి యొక్క లేక వెలుతురు మరియు నీటి సరఫరా, వైద్య పరిచర్యల ఏర్పాటు యొక్క లేక తదితర సదుపాయం యొక్క విలువ లేక ఏదేని ఇతర సేవ యొక్క విలువ లేక ఏదేని రాయితీ పూర్వకముగా ఆహారధాన్యముల లేక ఇతర వస్తువుల సరఫరా యొక్క విలువ;

(iii) ఏదేని ప్రయాణపు రాయితీ

చేరియుండును. కాని ఈ క్రిందివి చేరియుండవు.

(ఎ) ఏదేని బోనసు,

(బి) తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము క్రింద నియామకుడు ఏదేని పింఛను నిధికి, లేదా భవిష్య నిధికి లేదా వార్తాపత్రిక ఉద్యోగి ప్రయోజనము కొరకు చెల్లించిన లేదా చెల్లించవలసిన ఏదేని అంశదాయము;

(సి) అతని సేవా సమాప్తిపై చెల్లించవలసిన ఏదేని ఉపదానము (గ్రాట్యుయిటీ).

<u>విశదీకరణము</u>:- ఈ ఖండములో 'వేతనములు' అను పదములో ఆయా సమయములందు నియతము చేసిన ఏదేని వర్ణనతో కూడిన కొత్త బత్తెములు ఏవేని ఉన్నచో, అవి కూడ చేరియుండును.

(ఎఫ్) '*వర్కింగు జర్నలిస్టు' అనగా జర్నలిస్టు పని ప్రధాన వృత్తి అయియున్నట్టి మరియు ఒకటి లేక అంతకు ఎక్కువ వార్తాపత్రికల స్థాపనలలో, లేక వాటికి సంబంధించి పూర్తికాలిక లేక అంశకాలిక జర్నలిస్టుగా నియమితుడైన వ్యక్తి అని అర్థము; మరియు ఈ పదపరిధియందు సంపాదకుడు, అగ్రరచయిత (లీడరు-రైటరు), వార్తల సంపాదకుడు, ఉప-సంపాదకుడు, ఫీచరు-రైటరు, కాపీ టెస్టరు, రిపోర్టరు, విలేఖరి, వ్యంగ్య చిత్రకారుడు, వార్తా ఫోటోగ్రాఫరు మరియు ప్రూఫు-రీడరు చేరియుండును, కాని ఇందులో ఈ క్రిందివారు చేరి వుండరు:-

(i) ముఖ్యముగా నిర్వాహక లేక పరిపాలక హోదాలో నియుక్తుడై ఉన్న వ్యక్తి, లేక

(ii) పర్యవేక్షక హోదాలో పనిచేయుచుండి తన పదవికి సంబంధించిన నైర్యుక్త ధర్మములచే గాని తనయందు నిహితమైన అధికారములచే గాని ముఖ్యముగా నిర్వహణ స్వభావముగల కృత్యములను నిర్వర్తించుచున్న వ్యక్తి.

(జి) ఈ చట్టములో వాడబడియుండి నిర్వచింపబడక, పారిశ్రామిక వివాదముల చట్టము, 1947లో నిర్వచింపబడిన అన్ని పదములు మరియు పదబంధములు ఆ చట్టములో ఆయా పదములకు ఒసగబడిన అర్థమునే కలిగియుండును. 1947లో 14వది.

---

*శ్రమజీవి పాత్రికేయులు

## అధ్యాయము - 2

## వర్కింగు జర్నలిస్టులు

1947 లోని 14వ చట్టము వర్కింగు జర్నలిస్టులకు వర్తించుట. 1947 లోని 14వది.

3. (1) తత్సమయమున అమలునందున్న పారిశ్రామిక వివాదముల చట్టము, 1947 యొక్క నిబంధనలు, ఆ చట్టపు భావపరిధిలో కార్మికులకు మరియు వారికి సంబంధించి వర్తించునట్లుగనే, వర్కింగు జర్నలిస్టులకు మరియు వారికి సంబంధించి ఉపపరిచ్ఛేదము (2)లో నిర్దిష్టపరచబడిన మార్పులకులోబడి వర్తించును.

(2) సదరు చట్టమునందలి 25ఎఫ్ పరిచ్ఛేదమును వర్కింగు జర్నలిస్టుకు వర్తింపజేయుటలో, ఆ చట్టపు ఖండము (ఎ)లో ఒక కార్మికుని తీసివేయుటకు సంబంధించి, అందు నిర్దేశింపబడిన నోటీసు కాలావధికి బదులు, ఒక వర్కింగు జర్నలిస్టును తీసివేయుటకు సంబంధించిన ఈ క్రింద తెలిపిన నోటీసు కాలావధులు ఉంచబడిన ఎట్లో అట్లే అన్వయింపబడవలెను; అవేవనగా:-

(ఎ) సంపాదకుని విషయములో ఆరు మాసములు, మరియు

(బి) ఎవరేని ఇతర వర్కింగు జర్నలిస్టు విషయములో మూడు మాసములు.

తీసివేసిన కొన్ని కేసుల విషయములో ప్రత్యేక నిబంధనలు.

4. 1954 జూలై 14వ తేదీకి 1955 మార్చి 12వ తేదీకి మధ్య ఎప్పుడైనను ఎవరేని వర్కింగు జర్నలిస్టు తీసివేయబడినయెడల, అతడు--

(ఎ) అట్లు తీసివేయుటకు పూర్వము వ్రాతపూర్వకముగా ఒక మాసము ముందు నోటీసు ఈయబడిననే తప్ప, అతనిని తీసివేయుటకు అవ్యవహితపూర్వము, అతడు హక్కు కలిగియుండిన రేటు చొప్పున ఒక మాసము వేతనమును, మరియు

(బి) ఆ నియామకుని క్రింద సేవచేసిన ప్రతియొక పూర్తి సంవత్సరమునకు లేక ఆరుమాసములకంటె మించియుండు అందలి భాగమునకు పదునైదు దినముల సగటు జీతమునకు సమానమైన పరిహారమును తన నియామకుని నుండి పొందుటకు హక్కు కలిగియుండును.

గ్రాట్యుటీ చెల్లింపు.

5. (1) (ఎ) ఎవరేని వర్కింగు జర్నలిస్టు, ఈ చట్టము ప్రారంభమగుటకు పూర్వముగాని, ఆ తరువాత గాని ఏదేని వార్తాపత్రిక స్థాపనలో మూడు సంవత్సరములకు తక్కువ కాకుండ నిరంతర సేవలో ఉండియుండి, మరియు

(i) ఆ వార్తాపత్రిక స్థాపన యొక్క నియామకుడు క్రమశిక్షణ రూపేణ విధించబడిన శిక్షగా కాకుండ అన్యథా, ఏ కారణము వలననైనను అతని (ఆ వర్కింగు జర్నలిస్టు) సేవను సమాప్తి చేసినయెడల, లేక

(ii) అతడు పదవీ విరమణ వయస్సు చెల్లినందువల్ల పదవిని విరమించిన యెడల; లేక

(బి) ఎవరేని వర్కింగు జర్నలిస్టు, ఈ చట్ట ప్రారంభమునకు పూర్వముగాని, ఆ తరువాత గాని ఏదేని వార్తాపత్రిక స్థాపనలో పది సంవత్సరములకు

తక్కువకాకుండ నిరంతర సేవలో ఉండియుండి, అంతరాత్మ ప్రబోధ కారణముగ కాకుండ ఏదేని ఇతర కారణమున ఆ వార్తాపత్రిక స్థాపనలోని సేవకు 1961 జూలై 1వ తేదీనగాని, ఆ తరువాత గాని స్వచ్ఛందముగ రాజీనామా చేసినయెడల; లేక

(సి) ఎవరేని వర్కింగు జర్నలిస్టు, ఈ చట్ట ప్రారంభమునకు పూర్వము గాని, ఆ తరువాత గాని ఏదేని వార్తాపత్రిక స్థాపనలో మూడు సంవత్సరములకు తక్కువ కానట్టి నిరంతరసేవలో ఉండియుండి, అంతరాత్మ ప్రబోధ కారణముగ ఆ స్థాపనలోని సేవకు, 1961 జూలై 1వ తేదీనగాని, ఆ తరువాత గాని స్వచ్ఛందముగా రాజీనామా చేసినయెడల; లేక

(డి) ఎవరేని వర్కింగు జర్నలిస్టు, ఏదేని వార్తాపత్రిక స్థాపనలోని సేవలో ఉండగా మరణించినయెడల

ఆ వర్కింగు జర్నలిస్టుకు లేక అతడు మరణించిన సందర్భములో, అతని నామనిర్దేశితునికి లేక నామనిర్దేశితులకు, ఆ వర్కింగు జర్నలిస్టు మరణించినపుడు నామనిర్దేశనమేదియు అమలులోలేనిచో, సందర్భానుసారముగ, అతని కుటుంబమునకు, పారిశ్రామిక వివాదముల చట్టము, 1947 క్రింద లభించు ఏవేని ఫాయిదాలకు లేక 1947లో 14వది.
హక్కులకు భంగము కలుగకుండ, అట్టి ఉద్యోగ సమాప్తి, పదవీ విరమణ, రాజీనామా లేక అట్టి మరణము సంభవించిన మీదట, సేవచేసిన ప్రతియొక పూర్తి సంవత్సరమునకు, లేక ఆరు మాసములకంటె మించియుండు అందలి ఏదేని భాగమునకు పదునేడు దినముల సగటు జీతమునకు సమానమగు గ్రాట్యుటీని ఆ స్థాపన యొక్క నియామకుడు చెల్లించవలెను:

అయితే, ఖండము (బి)లో నిర్దేశించబడిన వర్కింగు జర్నలిస్టు విషయములో, అతనికి చెల్లించదగు మొత్తము గ్రాట్యుటీ పన్నెండున్నర మాసముల సగటు జీతమునకు మించరాదు:

అంతేకాక, ఎవరేని వర్కింగు జర్నలిస్టు, ఈ చట్ట ప్రారంభమునకు అవ్యవహితపూర్వపు పండ్రెండు మాసములలో ఏ దినమునన్నైనను ఆరుగురి కంటె ఎక్కువ మంది వర్కింగు జర్నలిస్టులు నియమింపబడని ఏదేని వార్తాపత్రిక స్థాపనలో నియమితుడైనయెడల అట్టి ప్రారంభమునకు పూర్వము ఏదేని కాలావధికిగాను అట్టి ఏదేని వార్తాపత్రిక స్థాపనలో నియమితుడైన వర్కింగు జర్నలిస్టుకు చెల్లించదగు గ్రాట్యుటీ లేక సేవచేసిన ప్రతియొక పూర్తి సంవత్సరమునకు లేక ఆరు మాసములకు మించిన అందలి ఏదేని భాగము, పదునేడు దినముల సగటు జీతమునకు సమానము కారాదు; అయితే అది--

(ఎ) క్రితము చేసినట్టి సేవా కాలావధి అయిదు సంవత్సరములకు మించియుండనిచో, సేవచేసిన ప్రతియొక పూర్తి సంవత్సరమునకు లేక ఆరు మాసములకంటె మించియుండు అందలి భాగమునకు మూడు దినముల సగటు జీతమునకు,

(బి) క్రితము చేసినట్టి సేవా కాలావధి అయిదు సంవత్సరములకు మించియుండి, పది సంవత్సరములకు మించియుండనిచో, సేవచేసిన ప్రతియొక పూర్తి సంవత్సరమునకు, లేక ఆరు మాసములకంటె మించియుండు అందలి భాగమునకు అయిదు దినముల సగటు జీతమునకు,

(సి) క్రితము చేసినట్టి సేవాకాలావధి పది సంవత్సరములకు మించినచో, సేవచేసిన ప్రతియొక పూర్తి సంవత్సరమునకు లేక ఆరు మాసములకంటె మించియుండు అంగరిలి భాగమునకు, ఏడు దినముల సగటు జీతమునకు

సమానముగ ఉండవలెను.

విశదీకరణ:— ఈ ఉపపరిచ్ఛేదము మరియు 17వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) నిమిత్తము "కుటుంబము" అనగా—

(i) వర్కింగు జర్నలిస్టు పురుషుడైన సందర్భంలో అతని వితంతువు, వివాహితులైనను కాకున్నను అతని బిడ్డలు మరియు అతనిపై ఆధారపడిన తల్లిదండ్రులు, మరియు అతని మృతపుత్రుని వితంతువు మరియు బిడ్డలు;

అయితే, వర్కింగు జర్నలిస్టు మరణించిన సమయమున భార్య అతనిచే పోషింపబడుటకు శాసనరీత్యా హక్కు కలిగియుండనిచో ఆ వితంతువు, కుటుంబ సభ్యురాలిగా భావింపబడరాదు;

(ii) వర్కింగు జర్నలిస్టు స్త్రీ అయిన సందర్భంలో, ఆమె భర్త, వివాహితులైనను కాకున్నను ఆమె బిడ్డలు, వర్కింగు జర్నలిస్టుపై లేక ఆమె భర్తపై ఆధారపడిన తల్లిదండ్రులు, మరియు ఆమె మృతపుత్రుని వితంతువు (భార్య) మరియు బిడ్డలు;

అయితే, ఆ వర్కింగు జర్నలిస్టు తన భర్తను, కుటుంబము నుండి మినహాయించవలెననెడి వాంఛను వ్యక్తపరచినచో, ఆ భర్త మరియు అతనిపై ఆధారపడిన తల్లిదండ్రులు ఆ వర్కింగు జర్నలిస్టు కుటుంబములో భాగముగా భావింపబడరాదు;

మరియు పైన తెలిపిన రెండింటిలో ఏ సందర్భములోనైనను, వర్కింగు జర్నలిస్టు యొక్క, లేక అతని మృత పుత్రుని యొక్క బిడ్డ మరొక వ్యక్తిచే దత్తు తీసికొనబడినచో మరియు దత్తు తీసికొనిన వ్యక్తి యొక్క వైయక్తిక శాసనము క్రింద, ఆ దత్తత శాసనరీత్యా పరిగణించబడినదైనచో, అట్టి బిడ్డ, ఆ వర్కింగు జర్నలిస్టు కుటుంబ సభ్యుడుగా భావింపబడరాదు.

(2) ఎవరేని వర్కింగు జర్నలిస్టు, ఏదేని వార్తాపత్రిక స్థాపనలోని సేవకు తన అంతరాత్మ ప్రబోధము కారణముగ స్వచ్ఛందముగ రాజీనామా చేసినాడా అను
1947లో 14వది. ఏదేని వివాదము, పారిశ్రామిక వివాదముల చట్టము, 1947 లేక పారిశ్రామిక వివాదముల దర్యాప్తుకు మరియు పరిష్కారమునకు సంబంధించి ఏదేని రాజ్యములో అమలునందున్న తత్సమానమైన ఏదేని శాసనము యొక్క భావపరిధిలో ఒక పారిశ్రామిక వివాదముగ భావింపబడవలెను.

(3) ఎవరేని నామనిర్దేశితుడు ఒక మైనరు అయియుండి, ఉపపరిచ్ఛేదము (1) క్రింద గ్రాట్యుటీ అతడు మైనరుగ ఉండగా చెల్లింపబడదగినదైనయెడల, అది 5-ఎ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3) క్రింద నియమింపబడిన వ్యక్తికి చెల్లింపబడవలెను:

అయితే అట్టి వ్యక్తి ఎవరును లేనియెడల, ఒక సమర్థ న్యాయస్థానముచే ఆ మైనరు ఆస్తికి సంరక్షకుడుగా నియమించబడిన వ్యక్తికి, లేక అట్టి సంరక్షకుడు ఎవరును నియమింపబడనియెడల, ఆ మైనరు యొక్క తల్లికిగాని తండ్రికిగాని, లేక తల్లిగాని తండ్రిగాని బ్రతికియుండనియెడల, ఆ మైనరు యొక్క ఎవరేని ఇతర సంరక్షకునికి చెల్లించబడవలెను.

అంతేకాక, ఆ గ్రాట్యుటీ ఇద్దరు, లేక అంతకెక్కువ మంది నామనిర్దేశితు లకు చెల్లింపబడదగినదైయుండి, వారిలో ఏ ఒకరు, లేక ఎవరైనను మరణించిన యెడల, ఆ గ్రాట్యుటీ బ్రతికియున్న నామనిర్దేశితునకు, లేక నామనిర్దేశితులకు చెల్లింపబడవలెను.

5-ఎ. (1) తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనములో లేక ఒక వర్కింగు జర్నలిస్టుకు చెల్లించదగు ఏదేని గ్రాట్యుటీ విషయమున మరణ శాసన సంబంధమైనదైనను ఇతరమైనదైనను ఏదేని వినియోగజనములో ఏమియున్నప్పటికిని, విహితరీతిగా చేయుబడిన నామనిర్దేశము, తత్సమయమున వర్కింగు జర్నలిస్టుకు రావలసిన గ్రాట్యుటీ చెల్లింపు పొందు హక్కును ఎవరేని వ్యక్తికి ఒసగునట్లు తాత్పర్యితమగునెడల, ఆ వర్కింగు జర్నలిస్టు మరణించిన మీదట ఆ నామ నిర్దేశితుడు - ఆ నామనిర్దేశము విహితరీతిగా మార్పు చేయబడిననే, లేక రద్దు చేయబడిననే తప్ప, - గ్రాట్యుటీ విషయమున రావలసిన డబ్బు, ఇతర వ్యక్తు లందరిని అపవర్జించి, పొందుటకు హక్కుదారైయుండును. వర్కింగు జర్నలిస్టు చే నామనిర్దేశము.

(2) ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశింపబడిన ఏదేని నామనిర్దేశము చేసిన వర్కింగు జర్నలిస్టుకంటె ముందుగానే నామనిర్దేశితుడు, లేక ఇద్దరు లేక అంత కెక్కువమంది నామనిర్దేశితులున్నయెడల, ఆ నామనిర్దేశితులు మరణించినచో, ఆ నామనిర్దేశము చెల్లనిదగును.

(3) నామనిర్దేశితుడు ఒక మైనరు అయినచో, వర్కింగు జర్నలిస్టు ఆ నామనిర్దేశితుడు మైనరుగా ఉండగా మరణించుచో గ్రాట్యుటీని పొందుటకు ఆ వర్కింగు జర్నలిస్టు ఏ వ్యక్తినైనను విహితరీతిగా నియమించుట శాసనసమ్మతమై యుండవలెను.

6. (1) ఈ చట్టము క్రింద చేయబడు ఏదేని నియమములకులోబడి ఏ వర్కింగు జర్నలిస్టునుగాని, ఏదేని వార్తాపత్రిక స్థాపనలో వరుసగా నాలుగు వారముల కాలావధిలో భోజన సమయముపోను, ఒక వంద నలుబది నాలుగు గంట లకు మించి పనిచేయవలెనని కోరరాదు లేదా పనిచేయుటకు అనుమతించరాదు. పనివేళలు.

(2) ప్రతియొక వర్కింగు జర్నలిస్టు, వరుసగా ఏదేని ఏడు దినముల కాలావధిలో వరుసగా ఇరువది నాలుగు గంటలకు మించని కాలావధిపాటు విశ్రాంతి తీసికొనుటకు అనుమతించవలెను. ఇందులో రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకుగల కాలావధి చేరియుండును.

<u>విశదీకరణ</u> - ఈ పరిచ్ఛేదము నిమిత్తము 'వారము' అనగా శనివారము మధ్యరాత్రి నుండి ఆరంభమగు ఏడు దినముల కాలావధి అని అర్థము.

**సెలవు.**

7. విహితపరచబడినట్టి సెలవు దినములు, యాధృచ్ఛిక సెలవుకు లేక ఇతర విధమైన సెలవులకు భంగము కలుగకుండ, ప్రతియొక వర్కింగు జర్నలిస్టు ఈ క్రింది సెలవులను పొందుటకు హక్కు కలిగియుండును.

(ఎ) డ్యూటీలో గడపిన కాలములో పదకొండింట ఒక వంతుకు తక్కువకాని కాలావధికి పూర్తి వేతనములతో కూడిన ఆర్జిత సెలవు;

(బి) సేవా కాలావధిలో పదునెనిమిదింట ఒక వంతుకు తక్కువకాని కాలావధికి సగము వేతనముపై వైద్య సర్టిఫికెట్టుపై సెలవు.

**వేతన రేట్లను నియతము చేయుట, లేక పునరీక్షించుట.**

8. (1) కేంద్ర ప్రభుత్వము, ఇందు ఇటు పిమ్మట నిబంధించబడిన రీతిగా,-

(ఎ) వర్కింగు జర్నలిస్టుల విషయమున వేతన రేట్లను నియతము చేయ వచ్చును;

(బి) ఈ పరిచ్ఛేదము క్రింద నియతము చేయబడిన, లేక వర్కింగు జర్నలిస్టుల (వేతనరేట్ల నియతీకరణ) చట్టము, 1958 లోని 6వ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ఆదేశములో నిర్దిష్టపరచిన వేతన రేట్లను, తాము సబబని తలచునట్లు, ఆయా సమయములందు పునరీక్షించవచ్చును.

1958లోని 29.

(2) కేంద్ర ప్రభుత్వము, వర్కింగు జర్నలిస్టులకు కాలానుపాతమైన పనికొరకును, మాత్రానుపాతమైన పనికొరకును వేతన రేట్లను నియతము చేయ వచ్చును, లేక పునరీక్షించవచ్చును.

**వేతనరేట్లను నియతము చేయుటకును, పునరీక్షించుటకును ప్రక్రియ.**

9. ఈ చట్టము క్రింద వర్కింగు జర్నలిస్టుల వేతన రేట్లను నియతము చేయుటకు, లేక పునరీక్షించుటకు కేంద్ర ప్రభుత్వము, ఆవశ్యకమైనట్లుగను, ఉపయుక్తమైనపుడును ఈ క్రింది వారితో కూడిన వేతన బోర్డు నొకదానిని ఏర్పాటు చేయవలెను,-

(ఎ) వార్తాపత్రిక స్థాపనలకు సంబంధించి నియామకుల ప్రతినిధులు ముగ్గురు వ్యక్తులు;

(బి) వర్కింగు జర్నలిస్టుల ప్రతినిధులు ముగ్గురు;

(సి) స్వతంత్ర వ్యక్తులు నలుగురు, వీరిలో ఒకరు ఒక ఉన్నత న్యాయ స్థానము యొక్క లేక సర్వోన్నత న్యాయస్థానము యొక్క న్యాయమూర్తిగ ఉన్న లేక ఉండిన వ్యక్తి అయియుండవలెను మరియు ప్రభుత్వము ఆయనను ఈ బోర్డుకు ఛైర్మనుగ నియమించవలెను.

**బోర్డు సిఫారసులు.**

10. (1) బోర్డు, తాము సబబని తలచు రీతిలో నోటీసును ప్రచురించుట ద్వారా, వర్కింగు జర్నలిస్టులకు సంబంధించి ఈ చట్టము క్రింద నియతము చేయబడు, లేక పునరీక్షించబడు వేతన రేట్లను గూర్చి తాము సబబని తలచు విన్నపములు చేసికొనవలసినదిగా వార్తాపత్రిక స్థాపనలను, వర్కింగు జర్నలిస్టులను మరియు వర్కింగు జర్నలిస్టుల వేతన రేట్లను నియతము చేయుటలో లేక పునరీక్షించుటలో హితము కలిగియున్న ఇతర వ్యక్తులను కోరవలెను.

(2) అట్టి ప్రతి విన్నపము లిఖితపూర్వకముగ ఉండి, ఆ బోర్డు నోటీసులో నిర్దిష్టపరచునట్టి గడువులోపల చేయబడవలెను. మరియు విన్నపము చేయు వ్యక్తి చెల్లించుటకై నియామకునికి గల స్తోమతను, లేక తన విన్నపమునకు సంబంధించి సంబద్ధమైనదని తోచునట్టి ఏదేని ఇతర పరిస్థితులను దృష్టియందుంచుకొని యుక్తమని తాను అభిప్రాయపడునట్టి వేతన రేట్లను అందులో తెలుపవలెను.

(3) బోర్డు పైన పేర్కొన్న విన్నపములు ఏవేని ఉన్నచో, అట్టి విన్నపములను లెక్కలోనికి తీసుకొనవలెను. తన సమక్షమున ఉంచబడిన ఢోగట్టాను పరిశీలించిన పిమ్మట వర్కింగు జర్నలిస్టుల వేతన రేట్లను నియతము చేయుటకు లేక పునరీక్షించుటకు తాము సబబని తలచునట్టి సిఫారసులను కేంద్ర ప్రభుత్వమునకు చేయవలెను మరియు అట్టి ఏదేని సిఫారసులో ఆ వేతన రేట్లు భవిష్యకాలిక ప్రభావముతోగాని, గతకాలిక ప్రభావముతోగాని ఏ తేదీ నుండి అమలులోనికి రావలెనో నిర్దిష్టపరచవచ్చును.

(4) కేంద్ర ప్రభుత్వమునకు ఏవేని సిఫారసులు చేయుటలో బోర్డు జీవన వ్యయమును, సమతుల్యమైన ఉద్యోగమునకు అమలులోనున్న వేతనరేట్లను, దేశములోని విభిన్న ప్రాంతములలో వార్తాపత్రిక పరిశ్రమకు సంబంధించిన పరిస్థితులను మరియు సంబద్ధమైనవని బోర్డుకు గోచరించు ఏవేని ఇతర పరిస్థితులను దృష్టియందుంచుకొనవలెను.

విశదీకరణ:- ఈ ఉపపరిచ్ఛేదములో నున్నదేదియు, అఖిల భారత ప్రాతిపదికపై వేతనపు రేట్లను నియతము చేయుటకై లేదా సవరించుటకై సిఫారసులు చేయుట నుండి బోర్డును నివారించునదికాదని ఇందుమూలముగా సందేహములను తొలగించుటకై ప్రఖ్యానించడమైనది.

బోర్డు అధికారములు మరియు ప్రక్రియ.

1947 లోని 14వది.

11. (1) ఉపపరిచ్ఛేదము (2)లో గల నిబంధనలకులోబడి బోర్డు పారిశ్రామిక వివాదముల చట్టము, 1947 క్రింద ఏర్పాటు చేయబడిన ఒక పారిశ్రామిక ట్రిబ్యునలుకు నిర్దేశించబడిన పారిశ్రామిక వివాదము యొక్క అధినిర్ణయము కొరకు ఆ ట్రిబ్యునలు వినియోగించు అధికారములన్నింటిని, లేక వాటిలో వేటినైనను వినియోగించవచ్చును, మరియు ఈ చట్టములోగల నిబంధనలకును, దాని క్రింద చేయబడిన నియమములు ఏవేని ఉన్నచో అట్టి నియమములకును లోబడి తమ ప్రక్రియను తానే క్రమబద్ధము చేసికొను అధికారము కలిగియుండవలెను.

(2) బోర్డుకు చేసికొనబడిన ఏవేని విన్నపములు, మరియు సాక్ష్యము రూపేణా బోర్డుకు అందజేయబడిన ఏవేని దస్తావేజులు,- ఆ విషయములో హితము కలిగియున్న ఎవరేని వ్యక్తి విహిత ఫీజు చెల్లించిన మీదట తనిఖీ చేయుటకు అందుబాటులో ఉంచవలెను.

(3) ఏదేని కారణము వలన, బోర్డు అధ్యక్షుని లేక ఇతర సభ్యుని పదవిలో ఏదేని ఖాళీ ఏర్పడినచో, కేంద్ర ప్రభుత్వము 9వ పరిచ్ఛేదపు నిబంధనల ననుసరించి ఆ పదవిలో మరొక వ్యక్తిని నియమించుట ద్వారా ఆ ఖాళీని పూరించవలెను, మరియు ఏ చర్యయైనను ఆ ఖాళీ ఏర్పడిన దశ నుండి అట్లు తిరిగి ఏర్పాటు చేయబడిన బోర్డు సమక్షములో కొనసాగించబడవచ్చును.

వేతన బోర్డు సిఫారసులను అమలుపరచుటకు కేంద్ర ప్రభుత్వ అధికారము.

12. (1) కేంద్ర ప్రభుత్వము బోర్డు సిఫారసులు అందిన పిమ్మట, వీలైనంత త్వరలో, ఆ సిఫారసులనుబట్టి, లేక ఆ సిఫారసుల స్వభావములో ముఖ్యమైన పరివర్తనలను కలిగించవని కేంద్ర ప్రభుత్వము అభిప్రాయపడునట్టి మార్పులు, ఏవేని ఉన్నచో, తాము సబబని తలచునట్లుగ అట్టి మార్పులకులోనై ఉత్తరువు చేయవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (1)లో ఏమి ఉన్నప్పటికిని, కేంద్ర ప్రభుత్వము తాము సబబని తలచినచో--

(ఎ) ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన స్వభావము కలిగిన మార్పులు కానట్టి మార్పులను తాము సబబని తలచునట్లుగ సిఫారసులలో చేయవచ్చును:

అయితే, కేంద్ర ప్రభుత్వము అట్టి ఏవేని మార్పులు చేయుటకు పూర్వము, తద్వారా బహుశ: ప్రభావితులు కాగల వ్యక్తులందరికి, విహితరీతిగా నోటీసు ఈయబడునట్లు చేయవలెను, మరియు ఈ విషయమున ఆ వ్యక్తులు లిఖిత పూర్వకముగ చేసికొనిన ఏవేని విన్నపములను లెక్కలోనికి తీసికొనవలెను; లేక

(బి) ఆ సిఫారసులను లేక వాటిలో ఏదేని భాగమును బోర్డుకు నిర్దేశించ వచ్చును; అట్టి సందర్భములో, దాని అదనపు సిఫారసులను పర్యాలోచించి కేంద్ర ప్రభుత్వము ఆ సిఫారసులనుబట్టి, లేక తాను సబబని తలచునట్లుగ ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన స్వభావపు మార్పులతోటి ఉత్తరువు చేయవలెను.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద కేంద్ర ప్రభుత్వము చేసిన ప్రతియొక ఉత్తరువు అందుకు సంబంధించి బోర్డు చేసిన సిఫారసులతో సహా రాజపత్రములో ప్రచురింప బడవలెను. మరియు ఆ ఉత్తరువు అట్లు ప్రచురించిన తేదీన, లేక భవిష్యకాలిక ప్రభావముతోగాని, గతకాలిక ప్రభావముతోగాని ఆ ఉత్తరువులో నిర్దిష్టపరచబడు నట్టి తేదీన అమలులోనికి వచ్చును.

వర్కింగు జర్నలిస్టుల ఉత్తరువునందు నిర్దిష్టపరచిన వాటి కంటె తక్కువ కాని రేట్లచొప్పున వేతన రేట్లకు హక్కు కలిగియుండుట.

13. 12వ పరిచ్ఛేదము క్రింద కేంద్ర ప్రభుత్వ ఉత్తరువు అమలులోనికి వచ్చిన మీదట ప్రతి వర్కింగు జర్నలిస్టు, ఏ సందర్భములోను ఆ ఉత్తరువులో నిర్దిష్టపరచబడినట్టి వేతనపు రేటుకంటె తక్కువకాని రేటు చొప్పున నియామకునిచే వేతనము పొందుటకు హక్కు కలిగియుండును.

మధ్యకాలీన వేతన రేట్లకు నియతము చేయుటకు ప్రభుత్వమునకు అధికారము.

13ఎ. (1) ఈ చట్టములో ఏమి ఉన్నప్పటికిని, వర్కింగు జర్నలిస్టుల విషయమున మధ్యకాలీన వేతన రేట్లను నియతము చేయుట ఆవశ్యకమని కేంద్ర ప్రభుత్వము అభిప్రాయపడినయెడల, వారు బోర్డుతో సంప్రదించి రాజపత్రములో అధిసూచన ద్వారా అట్టి మధ్యకాలిక వేతనరేట్లను నియతము చేయవచ్చును.

(2) అట్లు నియతము చేయబడిన ఏవేని మధ్యకాలీన వేతన రేట్లకు నియామకులందరు బద్ధులైయుండవలెను, మరియు ప్రతి వర్కింగు జర్నలిస్టు, ఏ సందర్భములోను, ఉపపరిచ్ఛేదము (1) క్రింద నియతము చేయబడిన మధ్యకాలీన వేతన రేట్లకంటె తక్కువకాని రేటు చొప్పున వేతనము పొందుటకు హక్కు కలిగి యుండును.

(3) ఉపపరిచ్ఛేదము (1) క్రింద నియతము చేయబడిన ఏవేని మధ్యకాలీన వేతనరేట్లు, 12వ పరిచ్ఛేదము క్రింద కేంద్ర ప్రభుత్వ ఉత్తరువు అమలులోనికి వచ్చువరకు, అమలులో ఉండును.

13ఎఎ. (1) ఈ చట్టములో ఏమి ఉన్నప్పటికిని, ఈ చట్టము క్రింద వర్కింగు జర్నలిస్టుల వేతన రేట్లను నియతము చేయుటకుగాను లేదా పునరీక్షించుటకుగాను 9వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన బోర్డు (ఏదైనప్పటికిని ఏదేని కారణము వలన) సమర్థవంతముగా పనిచేయుటలేదని, ట్రిబ్యునలును ఏర్పాటు చేయుట అవసరమని కేంద్ర ప్రభుత్వము అభిప్రాయపడినయెడల, కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా, ఈ చట్టము క్రింద వర్కింగు జర్నలిస్టుల వేతన రేట్లను నియతము చేయుటకుగాను లేదా పునరీక్షించుటకుగాను, ఉన్నత న్యాయస్థానము లేదా సర్వోన్నత న్యాయస్థానములో న్యాయమూర్తిగా ఉన్న లేదా ఉండిన వ్యక్తితో కూడిన ట్రిబ్యునలును ఏర్పాటు చేయవచ్చును. వర్కింగు జర్నలిస్టులకు సంబంధించి వేతన రేట్లు నియతము చేయుటకు లేక పునరీక్షించుటకు ట్రిబ్యునలు ఏర్పాటు.

(2) 10 నుండి 13-ఎ వరకు గల పరిచ్ఛేదముల నిబంధనలు, ఈ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఏర్పాటైన ట్రిబ్యునలుకు మరియు దానికి సంబంధించి వర్తించవలెను; కేంద్ర ప్రభుత్వము, వర్కింగు జర్నలిస్టులు, ఈ క్రింది మార్పులకులోబడి,-

(ఎ) బోర్డును గూర్చిన నిర్దేశములన్నియు అవి ఎక్కడ వచ్చినను ట్రిబ్యునలును గూర్చిన నిర్దేశములుగా అన్వయించుకొనవలెను.

(బి) 11వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3)లో,-

(i) బోర్డు ఛైర్మను మరియు ఇతర సభ్యుల పదవిని గూర్చిన నిర్దేశమును, ట్రిబ్యునలుగా ఏర్పాటైన వ్యక్తి పదవిని గూర్చిన నిర్దేశములుగా అన్వయించుకొనవలెను.

(ii) 9వ పరిచ్ఛేదమును గూర్చిన నిర్దేశమును ఈ పరిచ్ఛేదపు ఉప పరిచ్ఛేదము (1)ని గూర్చిన నిర్దేశముగా అన్వయించుకొనవలెను.

(సి) 13వ పరిచ్ఛేదము మరియు 13ఎ పరిచ్ఛేదములో 12వ పరిచ్ఛేదమును గూర్చిన నిర్దేశములను, ఈ పరిచ్ఛేదముతోపాటు చదవబడిన 12వ పరిచ్ఛేదపు నిర్దేశములుగా అన్వయించుకొనవలెను.

(3) ట్రిబ్యునలు, ఈ చట్టము క్రింద తమ కృత్యములను నిర్వహించుటలో, వేతన బోర్డు రికార్డుచేసిన సాక్ష్యముపైగాని, వేతనబోర్డు కొంత, తాము (ట్రిబ్యునలు) కొంత రికార్డుచేసిన సాక్ష్యముపైగాని వ్యవహరించవచ్చును:

అయితే, న్యాయ హితము దృష్ట్యా ఇదివరకే రికార్డు చేయబడిన సాక్షుల సాక్ష్యమును ఇంకను పరీక్షించవలసియుండునని ట్రిబ్యునలు అభిప్రాయ పడినచో, అట్టి సాక్షుల నెవరినైనను తిరిగి సమను చేయవచ్చును. అట్టి సాక్షుల అదనపు పరీక్ష, అడ్డు పరీక్ష, పునఃపరీక్ష ఏదేని ఉన్నచో దానిని అది అనుమతించు ప్రకారం చేసిన పిమ్మట వారిని ఉన్ముక్తులను చేయవలెను.

(4) ఉపపరిచ్ఛేదము (1) క్రింద ట్రిబ్యునలు ఏర్పాటు చేయబడిన తరువాత, 9వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటైన, అట్టి ట్రిబ్యునలు ఏర్పాటుకు అవ్యవహిత పూర్వము పనిచేయుచున్న బోర్డు రద్దగును, బోర్డుగా ఏర్పడియున్న సభ్యులు తమతమ పదవులను ఖాళీచేసినట్లు భావించవలెను:

అయితే వర్కింగు జర్నలిస్టులకు సంబంధించి, 13-ఎ పరిచ్ఛేదము క్రింద కేంద్ర ప్రభుత్వముచే నియతము చేయబడి ట్రిబ్యునలు ఏర్పాటుకు అవ్యవహిత పూర్వము అమలులో వుండిన ఏవేని మధ్యకాలీన వేతనరేట్లు ఈ పరిచ్ఛేదములో చదవబడిన 12వ పరిచ్ఛేదము క్రింద కేంద్ర ప్రభుత్వ ఉత్తరువు అమలులోనికి వచ్చునంత వరకు అమలులోవుండును.

## అధ్యాయము - 2ఎ

## జర్నలిస్టులుకాని వార్తాపత్రిక ఉద్యోగులు

జర్నలిస్టుకాని వార్తాపత్రికల ఉద్యోగుల వేతన రేట్లను నియతము చేయుట లేదా పునరీక్షణ చేయుట.

13బి. (1) కేంద్ర ప్రభుత్వము, ఇందు ఇటు తరువాత నిబంధించబడిన రీతిలో,--

(ఎ) జర్నలిస్టుకాని వార్తాపత్రిక ఉద్యోగుల వేతనరేట్లను నియతము చేయవచ్చును.

(బి) తాను సబబని తలచునట్టి అంతరావధులలో ఎప్పటికప్పుడు ఈ పరిచ్ఛేదము క్రింద నియతము చేసిన రేట్లను పునరీక్షించవచ్చును.

(2) కేంద్ర ప్రభుత్వము, జర్నలిస్టుకాని వార్తాపత్రిక ఉద్యోగుల విషయంలో, కాలానుపాతమైన పనికి మరియు మాత్రానుపాతమైన పనికి, వేతన రేట్లను నియతము చేయవచ్చును లేదా పునరీక్షణ చేయవచ్చును.

జర్నలిస్టుకాని వార్తాపత్రిక ఉద్యోగుల వేతన రేట్లను నియతము చేయుటకు లేక పునరీక్షించుటకు వేతన బోర్డు.

13-సి. ఈ చట్టము క్రింద జర్నలిస్టుకాని వార్తాపత్రిక ఉద్యోగుల వేతన రేట్లను నియతము చేయుటకు లేక పునరీక్షించుటకు, కేంద్ర ప్రభుత్వము ఆవశ్యకమైనట్లుగను, ఆవశ్యకమైనపుడును ఈ క్రింది వారితో కూడిన వేతన బోర్డు నొకదానిని ఏర్పాటు చేయవలెను,--

(ఎ) వార్తాపత్రిక స్థాపనలకు సంబంధించి నియామకుల ప్రతినిధులు ముగ్గురు;

(బి) జర్నలిస్టుకాని వార్తాపత్రికల ఉద్యోగుల ప్రతినిధులు ముగ్గురు;

(సి) స్వతంత్ర వ్యక్తులు నలుగురు - వీరిలో ఒకరు, ఒక ఉన్నత న్యాయస్థానము యొక్క లేక సర్వోన్నత న్యాయస్థానము యొక్క న్యాయమూర్తిగ ఉన్న లేక ఉండిన వ్యక్తి అయి ఉండవలెను. మరియు ఆయనను, ప్రభుత్వము ఈ బోర్డుకు ఛైర్మనుగ నియమించవలెను.

కొన్ని నిబంధనల వర్తింపు.

13-డి. 10వ పరిచ్ఛేదము నుండి 13-ఎ పరిచ్ఛేదము వరకు గల నిబంధనలు, 13-సి పరిచ్ఛేదము క్రింద ఏర్పాటైన బోర్డుకు మరియు దానికి సంబంధించి వర్తించవలెను, కేంద్ర ప్రభుత్వము మరియు జర్నలిస్టుకాని వార్తాపత్రిక ఉద్యోగులు ఈ క్రింది మార్పులకులోబడి-

(ఎ) మండలి దానిలోని వర్కింగు జర్నలిస్టులను గూర్చిన నిర్దేశములను అవి ఎక్కడ వచ్చినను, వరుసగా 13-సి వరుసగా క్రింద ఏర్పాటైన బోర్డు మరియు జర్నలిస్టుకాని వార్తాపత్రికల ఉద్యోగులను గూర్చిన నిర్దేశములుగా అన్వయించ వలెను.

(బి) 11వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3)లో 9వ పరిచ్ఛేదమును గూర్చిన నిర్దేశములకు, 13-సి పరిచ్ఛేదమును గూర్చిన నిర్దేశములుగా అన్వయించుకొన వలెను; మరియు

(సి) 13వ పరిచ్ఛేదము మరియు 13-ఎ పరిచ్ఛేదములో 12వ పరిచ్ఛేదమును గూర్చిన నిర్దేశములను, ఈ పరిచ్ఛేదముతోపాటు చదవబడిన 12వ పరిచ్ఛేదమును గూర్చిన నిర్దేశములుగా అన్వయించుకొనవలెను.

జర్నలిస్టుకాని వార్తాపత్రిక ఉద్యోగుల వేతన రేట్లను నియతము చేయుటకు లేదా పునరీక్షించుటకు ట్రిబ్యునలు ఏర్పాటు.

13-డిడి. (1) ఈ చట్టములో ఏమి ఉన్నప్పటికిని, ఈ చట్టము క్రింద జర్నలిస్టులుకాని వార్తాపత్రిక ఉద్యోగుల వేతన రేట్లను నియతము చేయుటకుగాను లేదా పునరీక్షించుటకుగాను, 13-సి పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన బోర్డు (ఏదైనప్పటికినీ, ఏదేని కారణము వలన) సమర్థవంతముగా పనిచేయుటలేదని, ట్రిబ్యునలును ఏర్పాటు చేయుట అవసరమని కేంద్ర ప్రభుత్వము అభిప్రాయపడిన యెడల, కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా ఈ చట్టము క్రింద జర్నలిస్టుకాని వార్తాపత్రిక ఉద్యోగుల వేతన రేట్లను నియతము చేయుటకుగాను, లేదా పునరీక్షించుటకుగాను ఉన్నత న్యాయస్థానము లేదా సర్వోన్నత న్యాయ స్థానములో న్యాయమూర్తిగా ఉన్న లేదా ఉండిన వ్యక్తితో కూడిన ట్రిబ్యునలును ఏర్పాటు చేయవచ్చును.

(2) 10 నుండి 13-ఎ వరకు గల పరిచ్ఛేదముల నిబంధనలు, ఈ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఏర్పాటైన ట్రిబ్యునలుకు మరియు దానికి సంబంధించి వర్తించవలెను. కేంద్ర ప్రభుత్వము, జర్నలిస్టుకాని వార్తాపత్రిక ఉద్యోగులు, ఈ క్రింది మార్పులకులోబడి,--

(ఎ) బోర్డు, వర్కింగు జర్నలిస్టులను గూర్చిన నిర్దేశములు అని ఎక్కడ వచ్చినను, వాటిని, క్రమముగా ట్రిబ్యునలును, జర్నలిస్టుకాని వార్తాపత్రిక ఉద్యోగులను గూర్చిన నిర్దేశములుగా అన్వయించుకొన వలెను.

(బి) 11వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3)లో

(i) బోర్డు ఛైర్మను మరియు ఇతర సభ్యుల పదవిని గూర్చిన నిర్దేశమును, ట్రిబ్యునలుగా ఏర్పాటైన వ్యక్తి పదవిని గూర్చిన నిర్దేశములుగా అన్వయించుకొనవలెను.

(ii) 9వ పరిచ్ఛేదమును గూర్చిన నిర్దేశము, ఈ పరిచ్ఛేదపు ఉప పరిచ్ఛేదము (1)ని గూర్చిన నిర్దేశముగా అన్వయించుకొనవలెను.

(సి) 13వ పరిచ్ఛేదము మరియు 13-ఎ పరిచ్ఛేదములో 12వ పరిచ్ఛేద మును గూర్చిన నిర్దేశములను, ఈ పరిచ్ఛేదముతోపాటు చదవబడిన 12వ పరిచ్ఛేద మును గూర్చిన నిర్దేశములుగా అన్వయించుకొనవలెను.

(3) ట్రిబ్యునలు, ఈ చట్టము క్రింద తను కృత్యములను నిర్వహించుటలో వేతనబోర్డు రికార్డుచేసిన సాక్ష్యముపైగాని, వేతనబోర్డు కొంత, తాము (ట్రిబ్యునలు) కొంత రికార్డుచేసిన సాక్ష్యముపైగాని వ్యవహరించవచ్చును:

అయితే, న్యాయ హితము దృష్ట్యా ఇదివరకే, రికార్డు చేయబడిన సాక్షుల సాక్ష్యమును ఇంకను పరీక్షించవలసివుందని ట్రిబ్యునలు అభిప్రాయ పడినచో అట్టి సాక్షులనెవరినైనను తిరిగి సమను చేయవచ్చును. అట్టి సాక్షుల అదనపు పరీక్ష, అడ్డు పరీక్ష, పునః పరీక్ష ఏదేని ఉన్నచో దానిని అది అనుమతించిన ప్రకారం చేసిన పిమ్మట వారిని ఉన్ముక్తులను చేయవలెను.

(4) ఉపపరిచ్ఛేదము (1) క్రింద ట్రిబ్యునలు ఏర్పాటు చేయబడిన తరువాత 13-సి పరిచ్ఛేదము క్రింద ఏర్పాటై అట్టి ట్రిబ్యునలు ఏర్పాటుకు అవ్యవహిత పూర్వము పనిచేయుచున్న బోర్డు రద్దగును. బోర్డు ఏర్పడివున్న సభ్యులు, తమ తమ పదవులను ఖాళీచేసినట్లు భావించవలెను:

అయితే, జర్నలిస్టుకాని వార్తాపత్రిక ఉద్యోగులకు సంబంధించి 13-డి పరిచ్ఛేదముతో చదవబడిన 13-ఎ పరిచ్ఛేదము క్రింద కేంద్ర ప్రభుత్వముచే నియతము చేయబడి, ట్రిబ్యునలు ఏర్పాటుకు అవ్యవహితపూర్వము అమలులోవుండిన ఏవేని మధ్యకాలీన వేతనరేట్లు, ఈ పరిచ్ఛేదముతో చదవబడిన 12వ పరిచ్ఛేదము క్రింద కేంద్ర ప్రభుత్వ ఉత్తరువు అమలులోనికి వచ్చునంతవరకు అమలులో ఉండును.

## అధ్యాయము - 3

## వార్తాపత్రిక ఉద్యోగులకు కొన్ని చట్టముల వర్తింపు

1946 లోని 20వ చట్టము వార్తాపత్రిక స్థాపనలకు వర్తించుట.

14. తత్సమయమున అమలులోనున్నట్లుగ పారిశ్రామిక ఉద్యోగ (స్థాయీ ఉత్తరువుల) చట్టము, 1946 యొక్క నిబంధనలు, ఏ వార్తాపత్రిక స్థాపనలో ఇరవై లేక అంతకెక్కువ మంది వార్తాపత్రిక ఉద్యోగులు పూర్వగామి పండ్రెండు మాసములలో ఏ దినముననైనను నియమితులైయున్నారో, లేక ఉండిరో అట్టి ప్రతియొక వార్తాపత్రిక స్థాపనకు, అట్టి వార్తాపత్రిక స్థాపనపైన తెల్పిన చట్టము లోని 1వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3) క్రింద అధిసూచన ద్వారా ఆ చట్టము వర్తింపచేయబడిన ఒక పారిశ్రామిక స్థాపన అయియుండిన ఎట్లో, మరియు వార్తాపత్రిక ఉద్యోగి ఆ చట్టపు భావపరిధిలో ఒక కార్మికుడు అయియుండిన ఎట్లో అట్లే, వర్తించవలెను.

1952 లోని 19వ చట్టము వార్తాపత్రిక స్థాపనలకు వర్తించుట. 1952 లోని 19వది.

15. తత్సమయమున అమలునందునున్నట్లుగ భవిష్య నిధుల చట్టము, 1952, ఏ వార్తాపత్రిక స్థాపనలో ఇరవై లేక అంతకెక్కువ మంది వ్యక్తులు ఏ దినముననైనను నియమితులైయుండినచో అట్టి ప్రతియొక వార్తాపత్రిక స్థాపనకు, అట్టి వార్తాపత్రిక స్థాపనపైన తెల్పిన చట్టములోని 1వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3) క్రింద అధిసూచన ద్వారా ఆ చట్టము వర్తింపజేయబడిన ఒక ఫ్యాక్టరీ అయి యుండిన ఎట్లో మరియు వార్తాపత్రిక ఉద్యోగి ఆ చట్టపు భావపరిధిలో ఒక ఉద్యోగి అయియుండిన ఎట్లో అట్లే, వర్తించవలెను.

## అధ్యాయము - 4

## వివిధ విషయములు

16. (1) ఈ చట్టపు నిబంధనలు, ఈ చట్ట ప్రారంభమునకు పూర్వము చేయబడినవైనను, తరువాత చేయబడినవైనను ఏదేని ఇతర శాసనము లేక ఏదేని అవార్డు, కరారు, లేక సేవా కాంట్రాక్టులో వాటికి అననుగుణముగ ఏమి ఉన్నప్పటికిని, ప్రభావము కలిగియుండును: — ఈ చట్టమునకు అననుగుణముగా నున్న శాసనములు మరియు కరారుల ప్రభావము.

అయితే, అట్టి ఏదేని అవార్డు, కరారు, సేవా కాంట్రాక్టు క్రింద గాని, అన్యథాగాని వార్తాపత్రిక ఉద్యోగి, ఏ విషయమును గూర్చియైనను అతడు ఈ చట్టము క్రింద హక్కుకలిగియున్న వాటికంటె మిక్కిలి అనుకూలమైన ప్రయోజనములకు హక్కు కలిగియున్నయెడల, ఆ వార్తాపత్రిక ఉద్యోగి, ఈ చట్టము క్రింద ఇతర విషయములను గూర్చిన ప్రయోజనములు పొందుచున్నప్పటికినీ, ఆ విషయమును గూర్చి మిక్కిలి అనుకూలమైన ప్రయోజనము పొందుటకు హక్కు కలిగియుండును.

(2) ఎవరేని వార్తాపత్రిక ఉద్యోగి, ఏదేని విషయమును గూర్చి ఈ చట్టము క్రింద హక్కు కలిగియున్న వాటికంటె మిక్కిలి అనుకూలమైన హక్కులు లేక విశేషాధికారములు అతనికి ఒసగబడుటకు తన నియామకునితో కరారు చేసికొనుట నుండి అతనిని ఈ చట్టములో నున్నదేదియు నివారించునదిగా అన్వయించబడరాదు.

16-ఎ. ఒక వార్తాపత్రిక స్థాపన విషయంలో దాని నియామకుడు 13-ఎఎ లేదా 13-డిడితో చదవబడిన 12వ పరిచ్ఛేదము క్రింద లేదా 12వ పరిచ్ఛేదము క్రింద జారీ చేసిన కేంద్ర ప్రభుత్వ ఉత్తరువులో నిర్దిష్టపరచిన రేట్లచొప్పున వార్తాపత్రిక ఉద్యోగులకు వేతనములను చెల్లించవలసిన బాధ్యత తనపై ఉన్న కారణముగా, ఎవరేని వార్తాపత్రిక ఉద్యోగిని బర్తరఫు చేయరాదు (డిశ్చార్జి) తొలగించరాదు లేదా తీసివేయరాదు. — నియామకుడు వార్తాపత్రిక ఉద్యోగులను బర్తరఫు మొదలగునవి చేయకుండుట.

17. (1) ఒక వార్తాపత్రిక ఉద్యోగికి నియామకుని నుండి ఈ చట్టము క్రింద ఏదేని డబ్బు రావలసియున్నయెడల ఆ వార్తాపత్రిక ఉద్యోగి తానే స్వయముగా గాని అతనిచే ఈ విషయమున లిఖితపూర్వకముగ ప్రాధికారము పొందిన ఎవరేని వ్యక్తిగాని, ఆ ఉద్యోగి మరణించిన సందర్భములో అతని కుటుంబ సభ్యుడెవరైననుగాని వసూలుచేయు ఏదేని ఇతర పద్ధతికి భంగము కలుగకుండ, అతనికి రావలసిన డబ్బు వసూలుకొరకు రాజ్య ప్రభుత్వమునకు దరఖాస్తు చేసికొనవచ్చును, మరియు అట్టి ఏదేని డబ్బు అట్లు అతనికి రావలసియున్నదని రాజ్య ప్రభుత్వముగాని ఈ విషయమున రాజ్యప్రభుత్వము నిర్దిష్టపరచునట్టి ప్రాధికారిగాని అభిప్రాయపడినచో వారు ఆ డబ్బుకొరకు కలెక్టరుకు ఒక ధృవపత్రమును జారీ చేయవలెను, మరియు అది భూమిశిస్తు బకాయి అయియుండిన ఎట్లో అట్లే కలెక్టరు దానిని వసూలు చేయుటకు పూనుకొనవలెను. — నియామకుని నుండి రావలసిన డబ్బు వసూలు.

(2) ఎవరేని వార్తాపత్రిక ఉద్యోగికి అతని నియామకుని నుండి ఈ చట్టము క్రింద రావలసిన డబ్బును గూర్చిన ఏదేని ప్రశ్న ఉత్పన్నమైనచో రాజ్య ప్రభుత్వము, తమంత తామేగాని తమకు దరఖాస్తు చేసికొనబడిన మీదట గాని ఆ ప్రశ్నను, పారిశ్రామిక వివాదముల చట్టము, 1947 క్రింద లేక పారిశ్రామిక — 1947 లోని 14వది.

వివాదముల దర్యాప్తు మరియు పరిష్కారమునకు సంబంధించినదై, రాజ్యములో అమలునందున్నట్టి తత్సమానమైన ఏదేని శాసనము క్రింద ఏర్పాటు చేసిన ఏదేని శ్రామిక న్యాయస్థానమునకు నిర్దేశించవచ్చును, మరియు అట్లు నిర్దేశింపబడిన ప్రశ్న సదరు చట్టము, లేక శాసనము క్రింద న్యాయనిర్ణయము కొరకు ఆ శ్రామిక న్యాయస్థానమునకు నిర్దేశింపబడిన విషయమైయుండిన ఎట్లో అట్లే సదరు న్యాయస్థానము విషయమున ఆ చట్టము, లేక శాసనము అమలు కలిగి యుండవలెను.

(3) ఏ రాజ్య ప్రభుత్వము శ్రామిక న్యాయస్థానమునకు నిర్దేశము చేసినదో ఆ నిర్దేశమునకు సంబంధించి ఆ శ్రామిక న్యాయస్థానము తమ నిర్ణయమును ఆ రాజ్య ప్రభుత్వముకు పంపవలెను. మరియు రావలసినదని శ్రామిక న్యాయస్థానము నిశ్చయించిన ఏదేని డబ్బును ఉపపరిచ్ఛేదము (1)లో నిబంధింపబడిన రీతిగా వసూలు చేయవచ్చును.

రిజిస్టర్లు, రికార్డులు మరియు మస్టరు పట్టికల నిర్వహణ.

17-ఎ. వార్తాపత్రిక స్థాపనకు సంబంధించిన ప్రతియొక నియామకుడు విహితపరచబడునట్టి రిజిస్టర్లకు, రికార్డులను మరియు మస్టరు పట్టికలను విహిత రీతిలో తయారుచేసి వాటిని నిర్వహించవలెను.

ఇన్‌స్పెక్టర్లు.

17-బి. (1) రాజపత్రములో అధిసూచన ద్వారా రాజ్యప్రభుత్వము తాము సబబని తలచునట్టి వ్యక్తులను ఈ చట్టము ప్రయోజనముల కొరకు ఇన్‌స్పెక్టర్లుగా నియమించవచ్చును, మరియు వారు తమ కృత్యములను ఏ స్థానిక హద్దులలో నిర్వహించవలెనో ఆ హద్దులను నిశ్చయించవచ్చును.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద నియమించబడిన ఎవరేని ఇన్‌స్పెక్టరు, ఈ చట్టము యొక్క లేక వర్కింగు జర్నలిస్టుల (వేతనరేట్ల నియతీకరణ) చట్టము,
1958 లోని 29. 1958 యొక్క ఏదేని నిబంధనలు ఏదేని వార్తాపత్రిక స్థాపన విషయములో పాటించబడినవా అని నిర్ధారణ చేయుట కొరకు--

(ఎ) తాము అవశ్యకమని భావించునట్టి సమాచారమును అందజేయవలసినదని నియామకుని కోరవచ్చును;

(బి) ఏదేని వార్తాపత్రిక స్థాపనలో, లేక దానికి సంబంధించిన ఏవేని ఆవరణలలో ఏదేని సబబైన వేళలో ప్రవేశించి, వానికి బాధ్యత వహించినట్లు కనుగొనిన ఎవరినైనను స్థాపనలోని వ్యక్తుల ఉద్యోగము లేక వేతనముల చెల్లింపు విషయములో ఏవేని లెక్కలను, పుస్తకములను, రిజిస్టర్లను మరియు ఇతర దస్తావేజులను పరీక్షించుటకై తమ సమక్షమున దాఖలు చేయవలసినదని కోరవచ్చును;

(సి) పైన తెల్పిన ఏ ప్రయోజనమునకైనను సంబద్ధమగు ఏదేని విషయమును గూర్చి నియామకునిని, అతని ఏజెంటును, లేక సేవకుని లేక ఆ స్థాపన యొక్క, లేక దానికి సంబంధించి ఆవరణల బాధ్యతవహించియున్నట్లు కనుగొనిన ఎవరేని ఇతర వ్యక్తిని, లేక ఆ స్థాపనలో ఉద్యోగి అని లేక ఉద్యోగిగా ఉండెనని ఇన్‌స్పెక్టరు విశ్వసించుటకు యుక్తమైన కారణమున్నట్టి ఎవరేని వ్యక్తిని పరీక్షించవచ్చును;

(డి) ఆ వార్తాపత్రిక స్థాపన విషయములో నిర్వహింపబడెడి ఏదేని పుస్తకము, రిజిస్టరు, లేక ఇతర దస్తావేజుల నకళ్లనుగాని లేక వాటి నుండి ఉదాహృతులను గాని తీసికొనవచ్చును.

(ఇ) విహితపరచబడినట్టి ఇతర అధికారములను వినియోగించవచ్చును.

(3) ప్రతియొక ఇన్‌స్పెక్టరు, భారత శిక్షాస్మృతి భావపరిధిలో ఒక ప్రభుత్వ సేవకుడుగా భావింపబడవలెను. 1860 లోని 45.

(4) ఏదేని దస్తావేజును, వస్తువును దాఖలుచేయుటకు లేక సమాచారము నందజేయుటకు ఉపపరిచ్ఛేదము (2) క్రింద ఒక ఇన్‌స్పెక్టరుచే కోరబడిన వ్యక్తి, అట్లు చేయుటకు శాసనరీత్యా బద్ధుడైయుండును.

18. (1) ఎవరేని నియామకుడు ఈ చట్టము యొక్క ఏవేని నిబంధనలను, లేక దాని క్రింద చేయబడిన ఏదేని నియమమును లేక ఉత్తరువును ఉల్లంఘించుచో అతడు, రెండు వందల రూపాయల దాక ఉండగల జుర్మానాతో శిక్షింపబడదగి యుండును. శాస్తి.

(1-ఎ) ఈ చట్టము క్రింది ఏదేని అపరాధమునకు దోషస్థాపితుడైయుండి, అదే నిబంధనను ఉల్లంఘించిన అపరాధమునకై మరల దోషస్థాపితుడైన ఏ వ్యక్తి యైనను, అయిదువందల రూపాయల దాక ఉండగల జుర్మానాతో శిక్షింపబడదగి యుండును.

(1-బి) ఏదేని అపరాధము ఒక కంపెనీ చేసియుండినయెడల, ఆ అపరాధము జరిగినపుడు, ఆ కంపెనీ వ్యాపార నిర్వహణ భారమునువహించి దానికై కంపెనీకి ఉత్తరదాయియైయుండిన ప్రతియొక వ్యక్తియు మరియు ఆ కంపెనీయు ఆ అపరాధమును చేసినట్లు భావించవలెను, మరియు తదనుసారముగ చర్యలు జరుపబడి శిక్షింపబడుటకు లోనుకావలెను:

అయితే, అట్టి ఎవరేని వ్యక్తి తనకు తెలియకుండ అపరాధము జరిగినదని గాని అట్టి అపరాధ నివారణకై తగు జాగ్రత్త అంతయు తాను తీసికొన్నట్లు గాని రుజువుచేసినచో, ఈ ఉపపరిచ్ఛేదములో నున్నదేదియు అతనిని ఏ శిక్షకును పాత్రుని చేయదు.

(1-సి) ఉపపరిచ్ఛేదము (1-బి)లో ఏమియున్నప్పటికిని, ఈ పరిచ్ఛేదము క్రింద ఏదేని అపరాధము ఒక కంపెనీ చేసియుండి, ఆ అపరాధము ఆ కంపెనీ యొక్క ఎవరేని డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి యొక్క సమ్మతితో, లేక మౌనానుకూలతతో జరిగినదని రుజువైనయెడల, ఆ డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి కూడ అట్టి అపరాధము చేసినట్లు భావించ వలెను. తదనుసారముగ చర్యలు జరుపబడి, శిక్షింపబడుటకు పాత్రుడగును.

(1-డి) ఈ పరిచ్ఛేదము నిమిత్తము,—

(ఎ) 'కంపెనీ' అనగా ఏదేని నిగమ నికాయము అని అర్థము, ఈ పదపరిధిలో ఫర్మ్, లేక వ్యక్తుల ఇతర అసోసియేషను చేరి యుండును.

(బి) ఫర్మ్‌కు సంబంధించి "డైరెక్టరు" అనగా ఆ ఫర్ములో భాగస్వామి అని అర్థము;

(2) ఒక ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటుకంటె, లేక మొదటి తరగతి మేజిస్ట్రేటు కంటె తక్కువ హోదాగల న్యాయస్థానమేదియు, ఈ పరిచ్ఛేదము క్రింద శిక్షింపదగిన ఏ అపరాధముగాని విచారణ జరుపరాదు.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద చేసినట్లు చెప్పబడిన అపరాధము ఏ తేదీన చేయబడినదో ఆ తేదీనుండి ఆరు మాసములలోపల దానిని గూర్చి ఫిర్యాదు చేయబడిననే తప్ప, ఏ న్యాయస్థానముగాని ఆ అపరాధమును సంజ్ఞానము చేయరాదు.

నష్టపూర్తి.

19. సద్భావముతో చేసిన, లేక చేయుటకు ఉద్దేశించిన దేనికొరకుగాని, ఈ చట్టము క్రింద మండలి ఛైర్మను, లేక ఇతర సభ్యునిపై లేక ట్రిబ్యునలుగా ఏర్పడిన వ్యక్తిపై లేదా నియమించబడిన ఇన్‌స్పెక్టరుపై ఎట్టి దావా, అభియోగము, లేక ఇతర శాసనిక చర్య ఉండదు.

నియామకులలోని లోపముల వలన చర్యలు శాసన మాన్యతను కోల్పోకుండుట.

19-ఎ. బోర్డుయొక్క ఏ కార్యముగాని, చర్యగాని, బోర్డులో ఏదేని ఖాళీ ఉన్నదను లేక బోర్డు ఏర్పాటులో ఏదేని లోపము ఉన్నదను కారణ మాత్రముననే ప్రశ్నింపబడరాదు.

వ్యావృత్తి.

19-బి. ప్రాథమిక మరియు అనుపూరక నియమములు, సివిలు సేవల (వర్గీకరణ, నియంత్రణ మరియు అపీలు) నియమములు, సివిలు సేవల (తాత్కాలిక సేవ) నియమములు, పునరీక్షిత సెలవు నియమములు; సివిలు సేవా వినియమములు, రక్షణ సేవలోని సివిలియన్ల (వర్గీకరణ, నియంత్రణ మరియు అపీలు) నియమములు, లేక భారత రైల్వే స్థాపన స్మృతి, లేక కేంద్ర ప్రభుత్వము ఈ విషయమున రాజపత్రములో అధిసూచించు ఏవేని ఇతర నియమములు, లేక వినియమములు వర్తించునట్టి ఒక ప్రభుత్వోద్యోగియైన ఏ వార్తాపత్రిక ఉద్యోగికిగాని ఈ చట్టములోను లేదా వర్కింగు జర్నలిస్టుల (వేతన రేట్ల నియతీకరణ)

1958లోని 29.

చట్టము, 1958లో ఉన్నదేదియు వర్తించదు.

నియమములు చేయు అధికారము.

20. (1) ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చుట కొరకు కేంద్ర ప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా నియమములు చేయవచ్చును.

(2) ప్రత్యేకించి మరియు పైన తెలిపిన అధికారము యొక్క వ్యాపకతకు భంగము వాటిల్లకుండను ఈ క్రింది అన్ని విషయములకై లేక వాటిలో వేటికైనను నిబంధనలు చేయవచ్చును, అవేవనగా:-

(ఎ) వర్కింగు జర్నలిస్టులకు గ్రాట్యుటీ చెల్లింపు;

(బి) వర్కింగు జర్నలిస్టుల పని గంటలు;

(సి) సెలవు దినములు, ఆర్జిత సెలవు, వైద్య సర్టిఫికెటుపై సెలవు, అవసర సెలవు, లేక వర్కింగు జర్నలిస్టులకు ఇవ్వదగు ఏదేని ఇతర రకమైన సెలవు;

(డి) ఈ చట్టము క్రింద తను కృత్యములను నిర్వహించుటలో బోర్డు లేక సందర్భానుసారముగ ట్రిబ్యునలు అనుసరించవలసిన ప్రక్రియ;

(ఇ) నామనిర్దేశముల ప్రరూపము, మరియు నామనిర్దేశములు చేయబడదగు రీతి;

(ఎఫ్) 5-ఎ పరిచ్ఛేదపు, ఉపపరిచ్ఛేదము (3) యొక్క ప్రయోజనముల కొరకు ఏ వ్యక్తినైనను నియమించదగు రీతి;

(జి) నామనిర్దేశముల మార్పు లేక రద్దు;

(హెచ్) 12వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) లోని, ఖండము (ఎ) క్రింద నోటీసు ఇచ్చు రీతి;

(ఐ) వార్తాపత్రిక స్థాపనలచే తయారుచేయబడి నిర్వహించబడవలసిన రిజిస్టర్లు, రికార్డులు మరియు మస్టరు పట్టికలు, అవి ఏ ప్రరూపములలో తయారుచేయబడి నిర్వహించబడవలెనో ఆ ప్రరూపము మరియు అందు నమోదు చేయబడవలసిన వివరములు;

(జె) ఇన్స్పెక్టరు వినియోగించదగు అధికారములు;

(కె) విహితపరచబడవలసిన, లేక విహితపరచబడదగు ఏదేని ఇతర విషయము;

(3) ఈ పరిచ్ఛేదము క్రింద చేసిన ప్రతి నియమమును దానిని చేసిన పిమ్మట వీలైనంత త్వరగా, పార్లమెంటు అధివేశనములో ఉన్న సమయమున మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు దాని ప్రతియొక సదనము సమక్షమున, ఉంచవలెను. అట్టి ముప్పది దినముల కాలావధి ఒకే అధివేశనములోగాని, రెండు లేక అంతకుమించి వరుసగా వచ్చు అధివేశనములలోగాని చేరియుండవచ్చును; మరియు పైన చెప్పిన అధివేశనమునకు లేక వరుసగా వచ్చు అధివేశనములకు వెనువెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వమే ఆ నియమములో ఏదేని మార్పు చేయుటకు, లేక ఆ నియమము చేయబడరాదని ఉభయ సదనములు అంగీకరించినచో, అటుపిమ్మట ఆ నియమము అట్లు మార్పుచేసిన రూపములో మాత్రమే ప్రభావము కలిగియుండును, లేక సందర్భానుసారముగ ప్రభావరహితమైయుండును, అయినప్పటికిని ఆ నియమమునందలి ఏదేని మార్పుగాని, రద్దుగాని అంతకు పూర్వము ఆ నియమము క్రింద చేసిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

21. 1960 లోని 58వ చట్టము ద్వారా రద్దు చేయబడినది.

## అనుసూచి

## (2 (డి) పరిచ్ఛేదమును చూడుము)

2వ పరిచ్ఛేదపు ఖండము (డి) నిమిత్తము,--

(1) ఉమ్మడి నియంత్రణ క్రింది రెండు లేక అంతకంటె ఎక్కువ వార్తాపత్రిక స్థాపనలను ఒకే వార్తాపత్రిక స్థాపనగా భావించవలెను.

(2) ఒక వ్యక్తి మరియు అతని లేక ఆమె యొక్క భార్య లేక భర్త, సొంతముగా కలిగియున్న రెండు లేక అంతకంటె ఎక్కువ వార్తాపత్రికలను అట్టి భార్య లేక భర్త తన సొంత వ్యక్తిగత నిధుల మూలముగా నిగమ నికాయము యొక్క ఏక్మైక యజమాని లేదా భాగస్వామి (పార్టనరు) లేదా వాటాదారుగా ఉన్నట్లు చూపబడిననే తప్ప,- ఒకే వార్తాపత్రిక స్థాపనగా భావించవలెను.

(3) భారతదేశంలోని ఏ ప్రాంతములోనైనను ఒకే పేరు లేదా ఒకే రకమైన పేరు కలిగి ఒకే భాషలో, ప్రచురించుచున్న లేక ఒకే రాజ్యములో లేదా సంఘ రాజ్య క్షేత్రములో ఒకే పేరు లేదా ఒకే రకమైన పేరు కలిగి అయితే వేరువేరు భాషలలో వార్తాపత్రికలను ప్రచురించుచున్న రెండు లేక అంతకంటె ఎక్కువ వార్తాపత్రిక స్థాపనలను, ఒకే వార్తాపత్రిక స్థాపనగా భావించవలెను.

(2) పేరాగ్రాఫు 1 (1) నిమిత్తము, రెండు లేక అంతకంటె ఎక్కువ గల వార్తాపత్రిక స్థాపనలను,--

(ఎ) (i) వార్తాపత్రిక స్థాపనలను ఉమ్మడి వ్యక్తి లేదా వ్యక్తులు సొంతముగా కలిగియున్నయెడల,

(ii) వార్తాపత్రిక స్థాపనలను ఫర్మలు సొంతముగా కలిగియున్న యెడల, - అట్టి ఫర్మలు అధిక సంఖ్యలో ఉమ్మడి భాగస్వాములను కలిగియున్నచో;

(iii) వార్తాపత్రిక స్థాపనలను, నిగమ నికాయములు సొంతముగా కలిగియున్నయెడల, ఒక నిగమ నికాయము మరొక నిగమ నికాయమునకు అనుబంధమైనచో లేక రెండునూ కామన్ హోల్డింగు కంపెనీకి అనుబంధమైనచో లేక వాటి ఈక్విటీ వాటాలను అధిక సంఖ్యలో ఒకే వ్యక్తి లేదా వ్యక్తుల సముదాయము నిగమితమొనర్చబడినదైనను, కాకున్నను సొంతముగా కలిగియున్నచో;

(iv) ఒక స్థాపనను నిగమ నికాయము సొంతముగా కలిగియుండి, మరొక స్థాపనను ఒక ఫర్మ సొంతముగా కలిగియున్నయెడల అధిక సంఖ్యలో ఆ ఫర్మలోని భాగస్వాములే నిగమ నికాయము యొక్క ఈక్విటీ వాటాలను అధిక సంఖ్యలో కలిగియున్నచో;

(v) ఒక దానిని నిగమ నికాయము సొంతముగా మరొక దానిని, నిగమ నికాయములు, భాగస్వాములుగా ఉన్న ఫర్ము సొంతముగా కలిగి యున్నయెడల, అధిక సంఖ్యలో అట్టి నిగమ నికాయముల ఈక్విటీ వాటాలను నేరుగాగాని, పరోక్షముగా గాని ఒకే వ్యక్తి లేదా వ్యక్తుల సముదాయము నిగమిత మొనర్చబడినదైనను కాకున్ననూ, సొంత ముగా కలిగియున్నచో;

(బి) సంబంధిత వార్తాపత్రిక స్థాపనల మధ్య కార్యనిర్వహణ పరమైన సమగ్రత ఉన్నయెడల

ఉమ్మడి నియంత్రణలో ఉన్నట్లుగా భావించవలెను."